# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన – 2 24-డిసెంబర్, 2014

మజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి, విద్యావేత్త పండిత మదన్ మోహన్ మాలవ్యకు భారతరత్న గౌరవం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు హర్షం వ్యక్తం చేశారు. భారతదేశ గౌరవాన్ని, గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పడంతో పాటు, బావి తరాలకు ఆదర్శనీయమైన పుట్టిన రోజు కలిగిన ఈ ఇద్దరు గొప్ప వ్యక్తులకు ఒకేసారి భారతరత్న రావడం యాదృచ్ఛికమే అయినప్పటికీ, ఓ మంచి అనుభూతిని కూడా కలిగిస్తున్నదన్నారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో పాలు పంచుకున్న ఇద్దరూ, వేర్వేరు రంగాల్లో సేవలందించి అత్యున్నత శిఖరాలు అందుకున్నారన్నారు. తెలంగాణ ప్రజల తరుపున, వ్యక్తిగతంగా కూడా కేంద్రం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. ప్రజలందరూ గౌరవించే మహోన్నత వ్యక్తులకు భారతరత్న గౌరవం ఇవ్వడం దేశానికి కూడా గర్వకారణంగానే ఉంటుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అయితే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసిన పివి నర్సింహారావుకు భారతరత్న ప్రకటించకపోవడం వెలితిగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. భారతరత్న గౌరవం పొందే అన్ని అర్హతలు పివికి ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికైనా పివికి భారతరత్న ప్రకటించాలని కేంద్రాన్ని కోరారు.

సిపిఆర్ఓ టు సిఎం